


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 06 సెప్టెంబర్ 2025 పేజీలు 06




### నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి తరలిన

# గ్రామ పాలన అధికారులు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సెప్టెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలనాధికారులకు నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి గ్రామ పాలన అధికారులు తరలి వెళ్లారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి 3 బస్సులను జిల్లా ఆదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల తహసిల్దారులు దిలీప్ కుమార్, శ్రీనివాసరావు దేశ్ పాండేలతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా గ్రామ పాలనా అధికారులకు నియామక ఉత్తర్వులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పాలనాధికారుల పోస్టింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి 124 మంది గ్రామ పాలనాధికారులు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు 3 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి బస్సులో ఒక ఉపతహసిల్దార్, ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉంటారని, గ్రామ పాలన అధికారులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 5, సూర్యా మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకున్నట్లు చింతలమానేపల్లి ఎస్ఐ ఇస్లావత్ నరేష్ తెలిపారు. మండల కేంద్రంలో శు క్రవారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో మండల కేంద్రం వైపు వస్తున్న మూడు బోలేరో వాహనాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న పశు వులను పట్టుకొగా ఆ పశువులలో 8 పశువులు మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరుగుతుందని త్వరలో వెల్లడిస్తామన్నారు.



### కైలాష్ టేకిడి ఆలయాన్ని

# దర్శించుకున్న ఎమ్మెల్యే

**బోథ్: సెప్టెంబర్ 5. సూర్య మేజర్ న్యూస్:**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని నిగిని గ్రామ సమీపంలో మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దులో కొలువైన ప్రఖ్యాత నర్మదేశ్వర కైలాష్ టేకిడి ఆలయాన్ని శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించి ప్రత్యేక పూజలు



చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ పూజారి లింబాజి మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ఎలుక రాజు, రాథోడ్ సజన్, బాబు సింగ్, ప్రవీణ్, దేవేందర్ రెడ్డి తదితరులు కలరు.



### బందోబస్తులో పాల్గొననున్న

**- ఎస్పీ అఖిల్ మహాజన్**

# 600 మంది పోలీసు సిబ్బంది

**- 350 సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిఘా**



**ఆదిలాబాద్,సెప్టెంబర్05,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి అప్రమత్తతో ఉంటూ పటిష్ట బందోబస్తు చర్యలను చేపట్టిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ముఖ్యంగా పట్టణంలో 600 మంది పోలీసు సిబ్బందితో నిమర్జనోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా 350 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటలు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. పట్టణంలో 8 క్లస్టర్లు ఎనిమిది సెక్టార్లుగా విభజించిన సిబ్బందిని అడుగడుగునా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో గణపతి ఉత్సవాలను పూర్తి చేసుకొని నిమజ్జన కా ర్య క్ర మా న్ని విజయవంతం చేయాలని సూచించారు. పట్టణంలో ముఖ్యమైన ప్రదేశాల నందు సమస్యాత్మక ప్రాంతాల నందు 23 పికెట్స్ ను ఏర్పాటు చేసి శాశ్వతంగా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా సిఐ స్థాయి అధికారిని ఏర్పాటు చేసి రెండు స్ట్రైకింగ్ ఫోర్సులను ఏర్పాటు చేసి 15 మంది పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచారు. పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క దారిలో సెక్టర్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షిస్తారన్నారు. ప్రధానమైన రోడ్ల నందు రూఫ్ టాప్ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. పట్టణంలో 15 మంది కెమెరా సిబ్బందిలను ఏర్పాటు చేసి సమస్యల సృష్టించే వారిని వీడియోగ్రఫీ ద్వారా గుర్తించడం జరుగుతుందన్నారు, ( మిగితా..2లో )

# నిద్రపోతున్న

### నీటి సరఫరా విభాగం



**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 5 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో మంచినీటిని సరఫరా సిబ్బంది నిద్రపోతున్నారని ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యానగర్‌లో మంచినీటిని సరఫరా చేసే పైపులు పగిలి నీరు వృధాగా పోతున్న సిబ్బంది



పట్టించుకోవడంలేదని, అప్పుడప్పుడు తత్కాలిక మరమ్మత్తులు చేసి చేతులు దులుపుకుంటున్నారని అంటున్నారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ కమిషనర్ పట్టించుకోకపోవడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అంటున్నారు. ఇప్పటికైనా స్పందించి తక్షణమే మరమ్మత్తులు పగడ్బందీగా చేపట్టాలని అంటున్నారు.



### ప్రజల ఆరోగ్య దృష్ట్యా

# ప్రత్యేక వైద్య శిబిరాలు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ ప్టెంబర్ :**

వర్షాకాలం అయినందున ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం అన్నారు. శుక్రవారం జిల్లాలో తిర్యాని మండలంలోని కన్నెపల్లి, తలండి, చింతపల్లి గ్రామాలలో నిర్వహించిన వైద్య శిబిరాలను సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ అంటు వ్యాధుల నియంత్రణలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ( మిగితా..2లో )

సూర్య
www.suryaa.com
శనివారం 06 సెప్టెంబర్ 2025



## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

# పత్రాల పంపిణీ

**- ఇంద్రవెల్లి, సిరికొండ మండలాలు కలిపి 402 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు - గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడి,స్థిర నివాసం కోసం ఇందిరమ్మ ఇండ్లు**




**ఆదిలాబాద్ బ్యూరో,సూర్య మేజర్ న్యూస్**

ఇంద్రవెల్లి మండలం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పివిటిజి.




లబ్ధిదారులకు ఎంపి గేడెం నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసన సభ్యులు వెడ్మ బొజ్జులు అందజేశారు.ఈ సందర్భంగా ఇంద్రవెల్లి, సిరికొండ మండలాలు కలిపి 402 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపి, ఎంఎల్ఏ, కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆదిలాబాద్ జిల్లాలోని వెనుకబడిన (పివిటిజి.) లబ్ధిదారులకు నూటికి నూరు శాతం శాచురేషన్ మోడ్‌లో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనాల్సిన పరిస్థితుల్లో స్వయం సహాయ సంఘాల (ఎస్‌హెచ్‌జిఎస్) ద్వారా బ్యాంకు రుణాలు తీసుకుని ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టాలని, సూచించారు.ప్రతి మండలానికి ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఒక అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)ను నియమించామని, వారు పర్యవేక్షణతో పాటు సాంకేతిక సహాయాన్ని అందిస్తారని తెలిపారు. ఇందుకు సంబంధించి అధికారులకు తగిన ఆదేశాలు ఇప్పటికే జారీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడి,స్థిర నివాసం ఏర్పరచుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు .



# బందోబస్తులో పాల్గొననున్న

## 600 మంది పోలీసు సిబ్బంది

**- 350 సీసీటీవీ కెమెరాలతో, డ్రోన్ కెమెరాతో నిఘా**

**- ఎస్పీ అఖిల్ మహాజన్**

మొదటి పేజీ తరువాయి...

డ్రోన్ కెమెరాతో పట్టణంలోని పరిస్థితిని పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా రెండు బృందాల సిబ్బందిని మఫ్టీలో ఉంచి ఆకతాయిల మరియు ప్రజలను రెచ్చగొట్టే వారి పై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా 20 మంది స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పట్టణంలో విధులను నిర్వర్తిస్తుండన్నారు. ప్రజలు తెలియజేసినటువంటి సూచనలు పాటించాలని తెలిపారు. నిమర్జనం ఉత్సవాలలో డీజే లకు అనుమతి లేదని, కనులకు హాని చేసే లేజర్ లైట్లకు, పేపర్ సెల్ లో యంత్రాలకు అనుమతులు లేవని తెలిపారు. ఓపిక తో ఉంటూ ప్రజలతో ప్రశాంతంగా వ్యవహరిస్తూ ముందుకు సాగించాలని సూచించారు. పట్టణంలో 15 మంది సీఐలు, నలుగురు డిఎస్పీలో,ఇద్దరు అడిషనల్ ఎస్పీ లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ పర్యవేక్షిస్తూ బందోబస్తు కొనసాగించడం జరుగుతుందన్నారు. చివరి గణపతి నిమర్జనం పూర్తి అయ్యేంతవరకు జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తతోనే వ్యవహరిస్తుందని శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా సిబ్బందికి సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో ప్రజలకు సమాచారం తెలిపేందుకు రెండు కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి సమాచారం అందించబడుతుందన్నారు. అదేవిధంగా రెండు నిమర్జనం ప్రదేశాలు పెన్గంగా మరియు చాంద టి నందు మహిళా సిబ్బందితో కలిపి బందోబస్తు ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించమని సూచించారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా రెండు వేల గణపతి విగ్రహాలను ప్రదర్శించినట్లు ఇప్పటివరకు దాదాపు జిల్లా వ్యాప్తంగా పదిహేను వందల గణపతుల నిమర్జనాలు విజయవంతంగా పూర్తి చేసుకుని, రేపటి కి 450 గణపతి విగ్రహాల నిమర్జనం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రత్యేక వైద్య శిబిరాలు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం**

మొదటి పేజీ తరువాయి...

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతపై వివరించి, నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీరు తీసుకునేలా



అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యందృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. పల్లవి, డా. వెంకటేష్, డా. అక్షిత, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు డిజె లు సీజ్

**- డీజే యజమానులు, ఆపరేటర్లపై 4 కేసులు నమోదు**

**- సి ఐ బండారి రాజు**

**ఇచ్చోడ,సెప్టెంబర్05,సూర్య మేజర్ న్యూస్**

సుప్రీంకోర్టు నియమ నిబంధనకు లోబడి సౌండ్ బాక్సును ఏర్పాటు చేయాలని అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపారు. గురువారం నేరడిగొండ మండలం వడూరు గ్రామం నందు గణపతి మండపాల వద్ద నిబంధనలకు అధిక్రమించి ఏర్పాటు చేసిన నాలుగు డీజీలను స్వాధీనం చేసుకొని డీజే యజమానులపై, ఆపరేటర్ల పై నేరడిగొండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగేలా అధిక శబ్దం వచ్చే విధంగా డీజే లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గణపతి మండపాల వద్ద ఎలాంటి డీజేలకు అనుమతి లేదని అతిక్రమించిన వారి పై చట్ట రీత్యా చర్యలు తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నేరడీ గొండ ఎస్ ఐ ఇమ్రాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పలువురు అటవీ ఉద్యోగులకు పదోన్నతులు, బదిలీలు

**జన్నారం, సెప్టెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్ :**

కాళేశ్వరం జోన్ లో విధులు నిర్వహిస్తున్న పలువురు అటవీ ఉద్యోగులకు



పదోన్నతులు కల్పిస్తూ, బదిలీ చేస్తూ కాళేశ్వరం జోన్ సిసిఎఫ్ ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. జన్నారం అటవీ డివిజన్ లో అల్లి నగర్ నార్త్ బీట్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న భుక్య భోజ్య నాయక్ కు సెక్షన్ ఆఫీసర్గా పదోన్నతి కల్పిస్తూ చింతగూడకు బదిలీ చేశారు. అదేవిధంగా ములుగు జిల్లా తాడ్వాయి రేంజ్ లో లావలా సెక్షన్ ఆఫీసర్గా పనిచేస్తున్న కుమారస్వామి కి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్గా పదోన్నతి కల్పిస్తూ జన్నారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్గా నియమించారు. అదేవిధంగా ఆసిఫాబాద్ రేంజ్ కన్నేరగాన్ ఎఫ్ ఎస్ ఓ గా పనిచేస్తున్న విజయ్ కుమార్ కు పదోన్నతి కల్పిస్తూ కవ్వాల్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్గా నియమించారు. అలాగే భూపాలపల్లి జిల్లా కల్వపల్లి రేంజ్ చెల్పూర్ బీట్ ఆఫీసర్గా పనిచేస్తున్న పురుషోత్తంకు సెక్షన్ ఆఫీసర్గా పదోన్నతి కల్పిస్తూ జన్నారం డివిజన్లోని అలీనగర్ సెక్షన్ ఆఫీసర్గా బదిలీ చేస్తూ ఉత్తరుడు జారీ చేయడం జరిగిందని స్థానిక ఎఫ్ డి ఓ రామ్మోహన్ తెలిపారు. పైన పేర్కొన్న నలుగురు అధికారులు మూడు నాలుగు రోజుల్లో తమ తమ సెక్షన్లలో బాధ్యతలు చేపట్టనున్నారు.

# గణేష్ మండపాల వద్ద

## మహిళల ఫ్రెండ్షిప్ గాజుల సందడి

**కడెం, సెప్టెంబర్ 5,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలం ధర్మాజీపేట్ గ్రామంలో వినాయక చవితిని



పురస్కరించుకొని మహిళలు ఫ్రెండ్ షిప్ గాజుల పండుగను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అనుమాన్ ఆలయం వద్ద గ్రామంలోని మహిళలు గోరింటాకు పెట్టుకొని నూతన వస్త్రాలు ధరించి ఒకరికి ఒకరు గాజులు వేసుకొని మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఒకరికి ఒకరం ఇలానే స్నేహబంధంతో ఎల్లవేళలా కలిసి ఉండేలా చూడాలని ఆ దేవున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుభక్తిని చాటుకున్న విశ్రాంత న్యాయమూర్తి

**జన్నారం, సెప్టెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్ :**

గురుపూజోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని కిస్టాపూర్ వాసి విశ్రాంత ఉపాధ్యాయుడు నోముల రాజమౌళి ని ఆయన శిష్యుడు విశ్రాంత న్యాయమూర్తి మంచిర్యాలకు చెందిన కనికరం రాజన్న శాలువా కప్పి



పాదాభివందనం చేసి గురుభక్తిని చాటుకున్నారు. 1960- 70 సంవత్సరంలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు కనికరం రాజన్న నోముల రాజమౌళి వద్ద జన్నారంలో చదువుకున్నారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా చదువు నేర్పిన ఉపాధ్యాయున్ని కలిసి సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని కనికరం రాజన్న అన్నారు.

## బహుమతులు ప్రధానం

**కాసిపేట, సెప్టెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని ముత్యంపల్లి శ్రీ సరస్వతి యూత్ గణేష్ మండలి వద్ద మాజీ వార్డు సభ్యురాలు ఏల్పుల గంగ బుచ్చయ్య ఆధ్వర్యంలో ఆటల పోటీల కార్యక్రమం నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం గంగ బుచ్చయ్య మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆటల్లో గెలుపోటములు సహజమని అన్నారు. నేటితరం పిల్లలు మొబైల్ ఫోన్లకు అడిక్ట్ అవకుండా బయట ఆటలు ఆడాలని సూచించారు. ఆటలు ఆడడం వల్ల శారీరకంగా, మానసికంగా ఉల్లాసాంగా, ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. యువత చెడు అలవాట్లకు అలవాటు కాకుండా మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సరస్వతి గణేష్ మండలి వారు భక్తిశ్రద్ధలతో గణేశుడిని పెట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో మహిళలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## మంచిర్యాల ఆధ్యాత్మిక కేంద్రంగా
# విలసిల్లాలి

-డీ సీ పీ భాస్కర్

### -కన్నుల పండుగగా అంజనీ పుత్ర గణనాథుని నవరాత్రుల వేడుకలు

**మంచిర్యాల,సెప్టెంబర్05,సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల జిల్లా వినాయక చవితి వేడుకల సందర్భంగా ఆధ్యాత్మిక కేంద్రంగా,శాంతి యుతంగానిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్ర లోని వంద ఫీట్ల రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వినాకయకుని మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డీసీపీని అంజనీ పుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్,ఎండీ పిల్లి రవి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ఆధ్యాత్మిక కేంద్రం గా విలసిల్లి శాంతి, ఐక్యతతో పండుగలు నిర్వహించుకోవాలన్నారు. తెలంగాణ పండుగలు మన సంస్కృతికి అద్దం పడతాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా ప్రతి పండుగను వేడుకగా నిర్వహించుకుని మధుర జ్ఞాపకాలుగా మలచుకోవాలన్నారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ వంద ఫీట్ల రోడ్డు వద్ద వినాయకుని ఏర్పాటు చేసిన నాటి నుంచి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని, వారి సహకారం, ఆశీర్వాద బలంతో సేవాకార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తు వినూత్న కార్యక్రమాలు చేపడుతూ విజయవంతంగా దూసుకు వెళ స్తామన్నారు.అనంతరం ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను శాలువాతో సత్కరించి



అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘాల అభివృద్ధికి

### ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి:ఎమ్మెల్సీ.

**కాగజ్నగర్ ,సెప్టెంబర్ 5,సూర్య మేజర్ న్యూస్:** కాగజ్నగర్లో 25 లక్షలతో మున్నూరు కాపు భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ దండే విఠల్.రాష్ట్రంలోని అన్ని కులాల సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. కాగజ్ నగర్ మున్నూరు కాపు సంఘ భవన



అభివృద్ధి కోసం 25 లక్షలతో చేపట్టిన పనులకు నేడు శుక్రవారం ఎమ్మెల్సీ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, కులబంధువులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించిన మంచిర్యాల డీసీపీ

**లక్షెట్టిపేట, ఆగష్టు 05, సూర్య మేజర్ న్యూస్ :** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను మంచిర్యాల డిసిపి భాస్కర్ , లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి, ఎస్సై సురేష్తో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ వినాయక విగ్రహాలను దర్శించుకుని అనంతరం మండప నిర్వాహకులతో మాట్లాడుతూ



నిమజ్జనం కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆంధ్రబోర్ మండపం నిర్వాహకులు డిసీపీ భాస్కర్ని ఆంధ్రబోర్ వద్ద గల గణేష్ మండపంలో ని ఘనంగా శాలువాతో సన్మానించారు.

## ఎయిమ్స్ స్కూలు ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్:** శ్రీరాంపూర్ ఆర్కే 6 ఏరియాలోని కృష్ణకాలనీలో శ్రీ నందీశ్వర గణేష్ మండలి సన్నిధిలో టీచర్స్డే సందర్భంగా శుక్రవారం ఎయిమ్స్ స్కూల్



ఉపాధ్యాయుడు కోరపు రాజును శ్రీ నందీశ్వర గణేష్ మండలి కమిటీ సభ్యులతో పాటు కాలనీవాసులు కలిసి ఘనంగా సన్మానించారు. కోరపు రాజు ఉపాధ్యాయ వృత్తి రీత్యా విద్యార్థులకు విద్య బుద్దులతో పాటు ఆధ్యాత్మిక చింతన,సామాజిక సేవలు,సాంస్కృతిక దైవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ అందరినీ ఉత్సాహపరుస్తూ నిత్య జీవితంలో అందరికీ ఆదర్శప్రాయులుగా నిలుస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో రాగిడి రాజు, కొంతం మహేందర్, రాగిడి రవి, నీలి సంతోష్, రామగిరి వినోద్, దార విజయ్, చెన్నూరు ప్రశాంత్, కడవేణి మహేందర్, పోగు సాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### అధికారులతో కలిసి గణేష్ నిమజ్జన ఏర్పాట్లను
# పరిశీలించిన సిర్పూర్ ఎమ్మెల్యే

**కాగజ్నగర్, సెప్టెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:** కాగజ్ నగర్ పట్టణంలోని పెద్దవాగు వద్ద రేపు శనివారం జరగనున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా మున్సిపల్ మరియు పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గత సంవత్సరం జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా చూడాలని, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కరెంటు సమస్య లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎలక్ట్రిసిటీ ఎస్ఈ రాథోడ్ శేషారావు కి సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామానుజం, సిఐలు ప్రేమ్ కుమార్, కుమార స్వామి, ఎస్ఐ సందీప్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, డీఈ రమాదేవి, భాజపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మండల సమస్యలపై ఎంపీ నగేష్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

**జన్నారం, సెప్టెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదిలాబాద్



ఎంపీ గెడం నగేష్ కు శుక్రవారం జన్నారం మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. రోటి గూడ కు వెళ్లే రహదారిపై హై లెవెల్ వంతెన, అలాగే మహమ్మదాబాద్ నుంచి రోటిగూడ వరకు నాలుగు కిలోమీటర్ల పొడవునా బీటీ రోడ్డు నిర్మాణం, లక్ష్మీదేవి టెంపుల్ రోడ్డు, పాతకాల నుంచి నల్ల పోచమ్మ వరకు రోడ్డు, జన్నారం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి, పొనకల్ మేజర్ పంచాయతీలో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం, చింతగూడెం నుంచి లక్ష్మీదేవి టెంపుల్ వరకు బీటీ రోడ్డు, బాదం పెల్లి అలుగు ఒర్రె బ్రిడ్జి నిర్మాణం, జన్నారంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీ నగేష్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని మండల బిజెపి అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో బిజెపి నాయకులు కొంతం శంకరయ్య, మేడ నరహరి, సేపూరి గోపాల్, ఉప్పు రాజన్న, నీరటి శ్రీనివాస్, శివ నూరి శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా వినాయకుడి శోభయాత్ర

**పెంబి, సెప్టెంబర్ 5,సూర్య మేజర్ న్యూస్:** పెంబి మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన (మాల) సంఘం, గంగపుత్ర సంఘం గణేష్ మండపాల వినాయకుల నిమర్జన శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా గణనాథుడి ఊరేగింపు నిర్వహించగా,నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఇందులో మాజీ ఎంపీటీసీ ఆరె రాజేందర్,బోరె రమేష్,చిట్టి,ధర్మరాజు,సాంబ, రాజ్ కుమార్,యోగి, కొండ్ర శ్రీకాంత్,బొక్కల రాజు,హరీష్,యోగి, భూమేష్, ఆయా మండపాల యూత్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం.
## గట్టి బందోబస్తు నిర్వహించిన సిఐ రాజు ,ఎస్సై శ్రీకాంత్

**గుడిహత్నూర్, సెప్టెంబర్ 05 మేజర్ సూర్య న్యూస్:** మండలంలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలో తొమ్మిది రోజులపాటు విశేష పూజలందుకున్న వినాయకులను గురువారం భక్తులు భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.ముందుగా పూజలు నిర్వహించి ట్రాక్టర్లలో వినాయకుని పెట్టి ఊరేగింపు నిర్వహించారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఇచ్చోడ సిఐ రాజు, ఎస్సై శ్రీకాంత్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి పతంగే బ్రహ్మానంద్ తమ వినాయక మండపం వద్ద ఎలాంటి సౌండ్ సిస్టంలు నృత్యాలు లేకుండా భజన మండలితో సాంప్రదాయ బద్ధంగా ప్రశాంతంగా దేవుని పాటలు భజన చేస్తూ ఊరేగింపు నిర్వహించి పలు గణేష్ మండపాలకు ఆదర్శంగా నిలిచారు.రాజీవ్ నగర్ కాలనీ కి చెందిన వినాయకుడికి నైవేద్యంగా పెట్టిన లడ్డును సూర్య గణేష్ మండపం నిర్వాహకులు వేలంపాట నిర్వహించగా మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది జోందళే అజయ్ కుమార్ ఐదువేల పదకొండు రూపాయలకు వేలం పాటలో లడ్డును దక్కించుకున్నారు. సూర్య గణేష్ మండపం నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కేంద్రే శివాజీ, రైల్వే బోర్డు మెంబర్ గణేష్ పటేల్, ఇచ్చోడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడే శీలా, రమేష్ జాదవ్, సిద్ధార్థ సనానే,కుమార్ కేంద్రే, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా గణ నాథుడి శోభాయాత్ర

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్**

నవరాత్రులు భక్తుల నుండి పూజలు అందుకున్న గణ నాథుడు నిమజ్జనానికి శోభాయాత్రగా శుక్రవారం బయల్దేరాడు. రామకృష్ణాపూర్ పట్టణంలో



సుమారు 150 మండపాలలో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు భక్తుల నుండి విశిష్ట పూజలు అందుకొని పట్టణ పుర వీధుల గుండా భక్తుల ఆటపాటలతో నృత్యాల నడుమ వైభవంగా గణపయ్యను నిమజ్జనానికి తీసుకెళ్లారు ఆయా మండపాల నిర్వాహకులు. స్థానిక రాజీవ్ చౌక్ లో ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పుర వీధుల గుండా భక్తులకు దర్శనం ఇచ్చిన వినాయకుడు రాజీవ్ చౌక్ వద్ద చివరి సారిగా భక్తులకు దర్శనమిచ్చి గోదావరి



నదికి నిమజ్జనానికి వెళ్లాడు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద చిన్నారి చిన్నారి కళాకారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జి రాజశేఖర్ బందోబస్తు కల్పించారు. బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, స్థానిక క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు పర్యవేక్షణలో భాగంగా స్థానిక రాజీవ్ లో ఏర్పాటుచేసిన ఉత్సవ కమిటీకి హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని గణేష్ మండపాలు ఎంతో భక్తి శ్రద్ధలతో నవరాత్రులు పూర్తి చేసుకొని శాంతియుత వాతావరణం లో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసుకోవాలని కోరారు, గణేష్ శోభాయాత్రలో ఉత్సవ కమిటీ సభ్యులు, పలు స్వచ్ఛంధ సేవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### సాప పండరికి నందిపేట్ విద్యార్థులచే

# శాలువాతో సన్మానం

**బైంసా (కుబీర్,)సెప్టెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**

నిజామాబాద్ జిల్లా నందిపేట మండల కేంద్రంలోని శ్రీ సాయి జూనియర్ కళాశాల నందు తెలుగు లెక్చరర్గా పని చేసిన డాక్టర్ సాప పండరికి తన శిష్యులైన కానుగుల చైతన్య, కానుగుల సందీప్ నందిపేట్ నుండి బైంసాకు విచ్చేసి,తన అభిమాన గురువుకు శాలువాతో సన్మానించారు. కానుల చైతన్య




మాట్లాడుతూ సబ్జెక్టుతో పాటు, పట్టుదల గురించి, ఆసక్తి గల రంగంలో ఇప్పటి నుండే తర్ఫీదు పొందాలనే విషయాన్ని గుర్తుంచుకొని, పోలీసు శాఖలో పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సంపాదించి స్థిరపడ్డామని, భర్త భూమేశ్వర్ యాక్సిస్ బ్యాంకులో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడని, మీరు బోధించిన విలువలతో కూడిన విద్యను మరువలేమని తెలుపగా, కానుగుల చైతన్యకు తన పోలీసు శాఖలో పదోన్నతి పొందాలని ఆ శీ ర్వ ది ం చా ర ు . ఈ కార్యక్రమంలో చైతన్య,భూమేశ్వర్ కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# ఏఐటీయుసి ఆధ్వర్యంలో మనుబోతుల కొమురయ్య వర్ధంతి వేడుకలు

**మందమర్రి, సెప్టెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

ఉద్యమాలే ఊపిరిగా.. ప్రజా కార్మిక పోరాటాలే శ్వాసగా పోరాట స్ఫూర్తిని రగిలించిన యోధుడు కామ్రేడ్ మనుబోతుల కొమురయ్యకు జోహార్లు అర్పిస్తూ ఏరియా ఏఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఏరియాలోని కేకే 5 గని, కేకే ఓసి, ఏరియా వర్క్ షాప్, యూనియన్ కార్యాలయంలో,డిపార్ట్మెంట్లలో మనుబోతుల కొమురయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయుసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్‌లు కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఇల్లందులో బొగ్గు గని కార్మిక కుటుంబంలో 1928 జూన్ 12న జన్మించిన మనుబోతుల కొమరయ్య, ఇల్లందులో విద్యను అభ్యసించిన రోజుల్లోనే కార్మికోద్యమాలకు ఆకర్షితుడై “ఉబ్బ”నాయకత్వంలో జరిగిన సమ్మె సందర్భంగా ముద్రించిన కరపత్రాలు సాహిత్యం చదివి కార్మిక పోరాటాల పట్ల అవగాహన పెంచుకొని ఉద్యమాలకు ఆకర్షితుడై చదువుకు స్వస్తి చెప్పి కామ్రేడ్ దేవూరి శేషగిరిరావు స్ఫూర్తితో పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు.







1940లో కొత్తగూడెం మెయిన్ వర్క్ షాప్ లో-టర్నర్-గా సింగరేణి ఉద్యోగంలో చేరి కార్మిక వర్గ పోరాటాలను నిర్మించి ముందుకు సాగారన్నారు. ఎన్నో అవరోధాలు నిర్బంధాలు ఎదురైనప్పటికీ మడమ తిప్పకుండా కార్మిక వర్గ ప్రయోజనాలపై సమరం సాధించాడు. కొమురయ్య సింగరేణిలో కార్మిక సంఘం నిర్మించి. కార్మికుల అందరిని ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని సంకల్పంతో 1942 మే 1న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ స్థాపించిన వారిలో ఒకరిగా యూనియన్ ద్వారా కార్మిక వర్గ శ్రేయస్సుకు నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి కొమరయ్య అని, యూనియన్ ద్వారా పోరాట స్ఫూర్తిని రగిలించిన యోధుడిగా తన ఇంటి పేరే యూనియన్ గా మారి యూనియన్ కొమరయ్యగా మారిన మహోన్నతుడు మన మనబోతుల కొమరయ్య అని ఆయన కార్మిక వర్గానికి చేసిన సేవలను కొనియాడారు. వేజ్ బోర్డు శాశ్వత సభ్యునిగా కోల్ ఇండియాలో లేని అనేక హక్కులను సింగరేణి కార్మికులకు సాధించి పెట్టిన ఘనత కొమురయ్యకే దక్కుతుందన్నారు. సింగరేణి కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్, పెన్షన్ సాధించడంతో పాటు సింగరేణిని బిఐఎఫ్ఆర్ పరిధి నుండి కాపాడడంతో పాటుతో కార్మికుల హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి కార్మికుల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని సింగరేణి ఉన్నన్ని రోజులు కొమురయ్య పేరు సంస్థలో చిర స్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు సోమిశెట్టి రాజేశం, పెద్దపెల్లి బానయ్య, ఎగ్గేటి రాజేశ్వరరావు, ముల్కలపెల్లి వెంకటేశ్వర్లు, గోపతి సత్యనారాయణ, సివి రమణ, సాధనవేణి ప్రభాకర్, పిట్ కార్యదర్శులు మర్రి కుమారస్వామి, ప్రేమ్ లాల్, పారిపెల్లి రాజేశం, కలువల శ్రీనివాస్, కే ఓదెలు, నాయకులు కన్నం వేణు, రాజేశ్ కుమార్ యాదవ్, ఎస్ కొండయ్య, కాసం సమ్మయ్య, పొన్నం శ్రీనివాస్, రాజేందర్, సదానందం, ఎస్ లక్ష్మణ్, విక్రమ్ సింగ్, హేమ చందు, కోటయ్య, మహిళా ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా బోనగిరి నరేందర్

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 5 సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయునిగా నస్కాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ ఎంపికైనారు. ఈ మేరకు



హైదరాబాద్ లో గురుపూజోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఈయనను పలువురు అభినందించారు.

## సాప పండరికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

**బైంసా(కుబీర్ ) ,సెప్టెంబర్ 06,సూర్య మేజర్ న్యూస్**

సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని,సామాజిక హితం కోరుతూ, అజ్ఞాన తిమిరాలు బాపి, విజ్ఞానాన్ని పంచి వేలాది మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించిన,ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగం సాధించి స్థిరపడ్డారని,వేలాది మంది విద్యార్థులకు మార్గ నిర్దేశకులు అయ్యారని తెలుపుతూ డాక్టర్ సాప పండరికి""ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం 2025 ప్రశంస పత్రం ఎస్ జె డబ్ల్యూ ఎస్ ఆర్ సి నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ అందిస్తూ, అంతేకాకుండా బడి మధ్యలో మానేసిన వారికి, నిరక్షరాస్యులకు, చదువుకోవాలని ఆసక్తి గల వారికి " తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ "వారు అందిస్తున్న విద్యా విధానంలో ఎంతో మంది మహిళలకు, యువకులకు చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాగుటవేశారని, ఓపెన్ స్కూల్ ద్వారా కూడా ఆర్మీ, ఏఎన్ఎం, వీఆర్వోలుగా పలు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడానికి కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ చీఫ్ సెక్రటరీ రామ్మోహన్రావు, ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా యూనియన్ కొమురయ్య 29వ వర్ధంతి

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సిహెచ్ పి లో ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ హరీరామకృష్ణ ఆధ్వర్యంలో యూనియన్ కొమురయ్య 29వ వర్ధంతి



కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎఐటియుసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ లింగయ్య, సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ, హాజరై మనుబోతుల కొమురయ్య సహించిన హక్కులను కార్మికులకు వివరించారు కార్మికులకు పెన్షన్ ప్రదాత మహిళా కార్మికులను అండర్ గ్రౌండ్ దింపకుండా చట్ట ప్రకారం సర్ఫేస్ లో ఉండాలని అందరికీ పెట్టించారు కోల్ ఇండియా లో లేనివిధంగా సింగరేణిలో అందరికి ఒక ఇంక్రిమెంట్ ఎక్కువ వచ్చేలా చేశారు క్యాడర్ స్కీమ్ ఇప్పించారు సింగరేణిలో ఇంకా అనేక హక్కులు సాధించారు చెప్పుకుంటూపోతే చాలా ఉన్నాయి అని అన్నారు. కంపెనీ నష్టాల బారిన పడి బి ఐ ఎఫ్ ఆర్ లోకి పోయినప్పుడు కార్మికులను అందరినీ ఏకం చేసి కంపెనీని లాభాల బాటలో కి తెచ్చారు అని కొనియాడారు యూనియన్ కొమురయ్య గా కార్మికుల మదిలో కొలువై ఎప్పటికీ కొలువై ఉంటారు అన్నారు ఈ కార్యక్రమం లో సి హెచ్ పి పిట్ కమిటీ సభ్యులు సిరాజ్ , శ్రీధర్,కృష్ణ స్వామి, నరేంద్ర,శ్రీనివాస్, చంద్రు,కిషోర్ కుమార్, కోటేశ్ , జె శ్రీనివాస్, మల్లమ్మ, చిలకమ్మ,రక్షిత, పద్మ, కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొరడి గణపతి ఆలయనిర్మాణానికి విరాళం

**భైంసా రూరల్,సెప్టెంబర్ 06,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామానికి చెందిన ఒడ్కేవార్ దేవాన్-కవితల కుమారుడు నరేష్ మాటేగాం గ్రామంలోని స్వయంభుగా వెలసిన కొరడి గణపతి ఆలయ నిర్మాణానికి 41వేల రూపాయలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికిదాతలుముందుకురావడం అభినందనీయమని తెలిపారు.అనంతరం దాతకు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.



సూర్య
www.suryaa.com
శనివారం 06 సెప్టెంబర్ 2025



### అంగరంగ వైభవంగా

## టీఎన్జీవోస్ వినాయక శోభాయాత్ర

**మంచిర్యాల,సెప్టెంబర్05,సూర్య మేజర్ న్యూస్ :**

నస్పూర్ కలెక్టరేట్ ప్రాంతంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం నిమజ్జనోత్స మంగళ హారతులు బాగా భజంత్రీలతో శుక్రవారం కన్నుల పండుగ సాగింది.జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కార్యనిర్వాహక అధ్యక్షులు ఉండేటి యోగేశ్వర్ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి వినాయక శోభ యాత్రను ప్రారంభించారు. అనంతరం దాతలకు విశిష్ట సేవలు అందించిన కమిటీ బాధ్యులకు అభినందన సన్మానం చేశారు. కమిటీ సభ్యులు మహిళలు పిల్లలు కేరింతల కొడుతూ గణపతి బప్పా మోరియా అంటూ ఎన్జీవోస్ కాలనీ వీధిలో తిరుగుతూ నృత్యాలు చేస్తూ శోభయాత్ర సాగింది.అనంతరం ఇందారం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అశోక్, ఏ వో . హనుమంతరావు, కమిటీ ముఖ్య బాధ్యులు పొన్నమల్లయ్య, సైదం మొండయ్య, హబీబ్ హుస్సేన్, శ్రీపతి బాబు రావు, నాగేశ్వర్, రామ్మోహన్. మహిళలు అరుణ, సప్న, స్వప్న, స్వర్ణలు భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.




# నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి





## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

వినాయక నవరాత్రుల అనంతరం శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం సమీపంలోని గోదావరి వంతెన వద్ద నిమజ్జన ఏర్పాట్లను ఇందారం పంచాయతీ సెక్రెటరీ సుమన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని, తదనగుణంగా రూపొందించిన రూట్ మ్యాప్ ను ఆయా మండళ్ల నిర్వాహకులు అనుసరించాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్యశాఖ, పోలీస్, రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని, భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాలలో క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గంగమ్మ ఒడికి చేరిన

# గణనాథుడు

**మందమర్రి, సెప్టెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**


తొమ్మిది రోజులపాటు భక్తుల పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడి చేరాడు. మందమర్రి పట్టణంలో శుక్రవారం గణేష్ ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా గంగా తనయుడి నిమజ్జనోత్సవాన్ని కనుల పండుగగా నిర్వహించారు. వైవిద్య భరితమైన రూపాల్లో తొమ్మిది రోజులు ఓ బొజ్జ గణపయ్యా.. నీ బంటు నేనయ్యా.. కమ్మని నెయ్యి కందిపప్పయ్యా.. అంటూ పాటలు పాడుకుంటూ భక్తులు సమర్పించిన ఉండ్రాళ్ళను ఆరగించిన శివపుత్రుడు బై బై అంటూ గంగమ్మ ఒడిలోకి వెళ్లిపోయాడు. శోభాయాత్రకు

- కన్నుల పండువగా శోభాయాత్ర
- ఆకట్టుకున్న గణనాధుని వైవిధ్యా రూపాలు - గణపతి పప్పా మోరియా నినాదాలతో మార్మోగిన మందమర్రి పట్టణం
- జైజై గణేశా అని నినదిస్తే.. బైబై అంటూ గంగమ్మలో విలీనమైన పార్వతి తనయుడు





ముందు తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న లడ్డు, కలశం, వస్త్రాలు, వేలం పాట నిర్వహించాగ, కొన్ని మండపాలు లాటరీ ద్వారా అందజేశారు. వేలాది మంది భక్తులు జై గణేశా జై జై గణేశా అని నినదిస్తూ గణపతి బప్పా మోరియా అంటూ జయ జయ ధ్వానాలు చేస్తూ నిర్వహించిన శోభయాత్ర ఆధ్యాంతం కన్నుల పండువగా సాగింది. శోభాయాత్రలో స్వామి వారికి మంగళహారతులతో భక్తులు స్వాగతం పలికారు. భాజా భజంత్రీల మధ్య మహిళలు, యువకులు, చిన్నారులు సంప్రదాయ బద్ధంగా ఏకరూప దుస్తులు ధరించి, కోలాటాలతో లయబద్ధంగా మహిళల నృత్యాలు అలరించాయి. యువత జోష్ తో ఇంటింటికి ప్రసాదాలు పంచుతూ, టపాసులు మోతలతో, రంగులు చల్లుకుంటూ కేరింతల నడుమ శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవ రాత్రులపాటు పూజలు అందుకుని, నిమజ్జనానికి బయలుదేరిన గణనాధులకు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నిమజ్జనానికి తరలిన ప్రతి ఒక్క గణనాధుని వాహనానికి కొబ్బరి కాయ కొట్టి, ఆయా గణపతి కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి, నిమజ్జన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమంలో అధికార యంత్రాంగం, పోలీసు, పురపాలక సంఘం, సింగరేణి, ఎలక్ట్రికల్ శాఖలు సమన్వయంతో వ్యవహరించి నిమజ్జనం విజయవంతానికి కారణమయ్యారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సీఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ సారధ్యంలో పోలీస్ యంత్రాంగం చక్కగా కృషి చేసింది.



### హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

## నిమజ్జనానికి తరలిన గణపయ్యలకు ఘన స్వాగతం

**మందమర్రి, సెప్టెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

నవ రాత్రులపాటు పూజలు అందుకుని, శుక్రవారం నిమజ్జనానికి బయలుదేరిన గణనాధులకు పట్టణంలోని పాత బస్టాండ్ జయ శంకర్ చౌరస్తాలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. నిమజ్జనానికి తరలిన ప్రతి ఒక్క గణనాధునికి కొబ్బరి కాయ కొట్టి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయా గణపతి కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి, నిమజ్జన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను కమిటీ సభ్యులకు సూచించారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల ఆధ్వర్యంలో, హిందూ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ముందస్తుగా మండపాల కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశాలు సత్ఫలితాలను



ఇచ్చాయి. సీఐ శశిధర్ రెడ్డి సారధ్యంలో ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం చక్కగా కృషి చేశారు. అలాగే నిమజ్జన కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ, ప్రభుత్వ అధికార యంత్రాంగం, పోలీసు యంత్రాంగం, పురపాలక సంఘం, సింగరేణి, ఎలక్ట్రికల్ శాఖలు సమన్వయంతో వ్యవహరించి నిమజ్జనం విజయవంతానికి కృషి చేశారు.

సూర్య www.suryaa.com
శనివారం 06 సెప్టెంబర్ 2025

## లంబోదరుడిని దర్శించుకున్న అధికారులు

**కాగజ్నగర్ , సెప్టెంబర్ 5 , సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ పట్టణంలోని కాపువాడ లో పర్యావరణానికి ప్రతీకగా 16 కిలోల కబూలీ తెల్ల శనిగలు తో కొలువుదీరిన గణనాథుడిని ఈరోజు శు క్రవారం కొమురం భీం జిల్లా అదనపు ఎస్పీ చిత్తరంజన్ , కాగ జ్ నగర్ సబ్



కలెక్టర్ శ్రద్ధ శుక్ల , మరియు ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సుశాంత్ సుఖ్ దేవ్ బొబ్డే సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తాజా,మాజీ వార్డ్ కౌన్సిలర్ పిర్సింగుల జయచందర్ మరియు మండప నిర్వాహకులు ఉన్నతాధికారులకు తీర్థ,ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చిత్తరంజన్ మాట్లాడుతూ ప్రజలందరూ గణేష్ నిమర్జనం శోభాయాత్రలో శాంతియుతంగా పాల్గొనాలని ప్రశాంత వాతావరణంలో గణనాథుని నిమజ్జనం చేయాలని పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు ఆడపడుచులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో పేద మధ్యతరగతి వర్గాలకు అపార ప్రయోజనం

**సారంగాపూర్,సెప్టెంబర్ 6,సూర్య మేజర్ న్యూస్**

జీఎస్టీ తగ్గింపుతో పేద మధ్యతరగతి వర్గాలకు అపార ప్రయోజనం చేకూరుతుందని,బిజెపి పార్టీ సారంగాపూర్ మండల అధ్యక్షుడు కాల్వ నరేష్ అన్నారు.జీఎస్టీ తగ్గింపును హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో మోది



చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చంద్ర ప్రకాష్ గౌడ్,శ్రావణ్ కుమార్,వీరయ్య, సాగర్ రెడ్డి,రాథోడ్ నారాయణ,ఎల్లన్న,పోతన్న, గణపతి,చిన్నయ్య,నర్సింగరావు భీమలింగం,దయాకర్ రెడ్డి,రవీందర్ శేఖర్ దేవన్న నానక్ సింగ్ మచ్చేందర్,భూమేష్,శేఖర్,శివరాం తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శం సర్వేపల్లి రాధాకృష్ణన్

**సారంగాపూర్,సెప్టెంబర్ 6,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా



నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సముద్రాల గీతా తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శమని, విద్యారంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు.విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విమల, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తేజాపూర్ లో వివిధ మండపాలలో నెలకొన్న గణనాథులను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ. సెప్టెంబర్ 5 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని తేజాపూర్ గ్రామంలో ని రెడ్డి యూత్, ఫ్రెండ్స్ యూత్ మండపాలలో ఏర్పాటు చేసిన గణనాథులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భజన కీర్తనలతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మండపాలలోని గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు మండపాల



యూత్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం భక్తిశ్రద్ధలతో నిర్వహించి వీడ్కోలు పలకాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, శివారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శోభన్ రెడ్డి, పద్మనాభం రెడ్డి, అజయ్ రెడ్డి, జితేందర్ రెడ్డి, రాజ్ కిరణ్ రెడ్డి రాజ్ కిరణ్ రెడ్డి, పోతా రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, నల్ల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీలు

**లోకేశ్వరం, సెప్టెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలోని ఉపాధి హామీ తనిఖీలు ఎస్ఆర్పి మహేష్ డి ఆర్ పి ఎంపీడీవో సోలామాన్ రాజ్ నిర్వహించారు . ఈ సందర్భంగా డిఆర్పి మాట్లాడుతూ మహేష్ మరియు అధికారులు మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఉపాధి కూలీల యొక్క పేమెంట్లను పరిశీలించడం జరిగిందని బర్ల షెడ్లు గొర్ల షెడ్లు నూతనంగా నిర్మించుకున్న వారివి అధికారులు పరిశీలించారు . అలాగే ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులను పరిశీలించి తనిఖీలు చేశారు.



అలాగే నూతనంగా బర్ల షెడ్లు గొర్ల షెడ్లు నూతనంగా నిర్మించుకోవాలని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ అనిల్ టి ఏలు మంజుల హారిక ఫీల్డ్ అసిస్టెంట్ సాయన్న సాయినాథ్ ఉమెన్ రైట్స్ అధ్యక్షుడు బాపూరావు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాధుని నిమర్జనం

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 05, సూర్య మెజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఆర్కే 6 కృష్ణ కాలనీలో శ్రీ నందీశ్వర గణేష్ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా గణేష్ నిమర్జన కార్యక్రమం జరిగింది. గణేష్ నవరాత్రులలో 9 దినముల పాటు ఉదయం,



సాయంత్రం విగ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో పూజలు అందుకున్న వివిధ రకాల వస్తువులను భక్తులు భక్తిశ్రద్ధలతో దైవానుగ్రహం అని భావించి వేలంపాటలో నువ్వా నేనా అనే విధంగా గెలుపోటముల పై తనకు ఇష్టమైన వస్తువులను దక్కించుకున్నారు. శ్రీ నందీశ్వర గణేష్ మండలి లో ప్రతి సంవత్సరం పూజలు చేయించుకున్న భక్తులు పలువురు తమకు కలిగిన శుభా లాభాల క్షేమంల గురించి వివరించారు. విగ్నేశ్వరుని ఊరేగింపు కార్యక్రమం లో బాణాసంచాల మధ్య పురుషులు భక్తిశ్రద్ధలతో నృత్యాలు చేస్తూ, మహిళా భక్తులు ఒకే రకమైన దుస్తులను అలంకరించి కోలాటం ఆడడం జరిగింది. ఈ ఊరేగింపు కార్యక్రమంలో వివిధ వాడలలో భక్తులు తాను కోరుకున్న



కోరికలను నెరవేరాలని కొబ్బరికాయల, పసుపు కుంకుమ, దక్షిణ, బియ్యం సమర్పించి ఆ భగవంతుడి ఆశీర్వాదం తమ కుటుంబాలపై కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ నందీశ్వర గణేష్ మండలి చైర్మన్ కోరపు రాజు, అధ్యక్షులు సింగని వీరస్వామి, కడారి మల్లయ్య, రాగిడి రాజు, కొంతం మహేందర్, రాగిడి రవి, రామగిరి వినోద్, కోంద్ర సతీష్, గుడికందుల అఖిల్, చెన్నూర్ ప్రశాంత్, వేల్పుల సంపత్, నూనెటి శ్రీనివాస్, నీలి సంతోష్, ఎనగందుల వెంకటేష్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి బిజెపి నాయకుల పాలాభిషేకం

**సోన్, సెప్టెంబర్ 5 సూర్య మేజర్ న్యూస్:**

భారత ప్రధాని మోడీ చిత్రపటానికి మండల బిజెపి నాయకులు శు క్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు మార గంగారెడ్డి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా జీఎస్టీ నీ సులభతరం చేస్తూ, తీసుకున్న నిర్ణయంపై గౌరవ బీజేఎల్పీ నాయకులు, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి



మహేశ్వర్ రెడ్డి సూచన మేరకు, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సోన్ మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ముత్కపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి మామిడాల సంతోష్, సుంచు సవీన్, ఉపాధ్యక్షుడు బోనగిరి గంగయ్య, నాయకులు మూఢ భూమేష్,జక్క రాజేశ్వర్,బర్మా రాజ నరసయ్య, రాచ మనోహర్, జనతా నరసయ్య, కొండూరు సురేష్,పోశెట్టి,అన్వేష్ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అమహారాజుల ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ, సెప్టెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఈస్పూర్ గ్రామంలో నిర్వహించే గణపతి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన భాప్చంద్, మరియు సూరజ్ మహారాజు లను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఇద్దరు మహారాజులతో కలిసి గణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.



అనంతరం ఈశ్వర్ గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.